AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com








akshithanews akshithatelugudaily

శుక్రవారం 18, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 175 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్


- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- జపాన్ పర్యటనలో సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

# తొలిరోజే కీలక ఒప్పందం

సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.





వార్త 2లో



## రాహుల్ ఇమేజీని తట్టుకోలేకే
# కుట్ర కేసులు

- హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా
- మోదీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్
- బిజెపి కుట్రల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

వివరాలు 2లో..

నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి



వివరాలు 2లో..

## సోనీ సంస్థను సందర్శించిన
# రేవంత్ బృందం

### కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్‌ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు--ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.





# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధంగా ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కేటీఆర్

వార్త 2లో

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని.. అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు.

# తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి



వార్త 2లో

# ఎమ్మెల్యేలలకు కేటాయించిన భూములు స్వాధీనం

### పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం

### ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఉ, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటు పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు.



# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

### గతంలో ధరణిలో అనేక మోసాలు

### లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం

### భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :**

ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు-కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

### ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధంగా ఉన్నారు

### సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి

### మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

### 21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

# రాహుల్ ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు

### హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

### మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

### బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**






నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు.



తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# తొలిరోజే కీలక ఒప్పందం

### వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి

### ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం


### జపాన్ పర్యటనలో సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.





# వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చే ధాన్యానికి మంచి ధర అందించాలి

### రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

### పేట వ్యవసాయ మార్కెట్ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు రైతులు తీసుక వచ్చే ధాన్యంకు మంచి ధర అందించి వారి కళ్లలో ఆనందం నింపాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా సంబందిత మార్కెట్ అధికారులను ఆదేశించారు. గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ఆయన సందర్శించి రైతుల ధాన్యాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కార్యాలయంలో రైతులకు పడిన ధరలను పరిశీలించి రైతులకు మంచి ధర వేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటుందన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యంకు మూడు రోజుల్లో రైతుల డబ్బులను వారి అకౌంట్లో జమ చేస్తుందన్నారు. అలాగే సన్న ధాన్యానికి బోనస్ క్వింటాకు రూ. 500 చెల్లిస్తుందని వివరించారు. మార్కెట్, ఐకెపి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తేమ, తాలు లేకుండా శుభ్రంగా తీసుకువస్తే వెంటనే కొనుగోలు చేయడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చు అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి మార్కెట్ కు వచ్చే రైతులకు వేసవి కాలం దృష్ట్యా చల్లటి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. గురువారం మార్కెట్ కు 616 మంది రైతులు 19 వేల 198 క్వింటాల ధాన్యం తీసుకురాగా జై శ్రీరామ్ రకం ధాన్యం కు అత్యధికంగా క్వింటాకు రూ. 2,379 ధర లభించిందని అన్నారు. ఆయన వెంట మార్కెట్ సెక్రటరీ సంతోష్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, యు డి సి ఖాసిం, కాంగ్రెస్ నాయకులు మర్ల కరుణాకర్ రెడ్డి, ధారావత్ ధర్మానాయక్, సిరివెల్లి సైదులు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం అక్రమంగా ఇరికించిన కాంగ్రెస్ నాయకుల పేర్లకు నిరసన గా ధర్నా




**వరంగల్, అక్షిత బ్యూరో:**

నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియాగాంధీ, రాహుల్ గాందీలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై కక్షపూరిత విధానాలు అవలంబిస్తున్నదని దానిలో భాగంగా నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంది, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్ లో అక్రమంగా ఇరికించారని మోడీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో వరంగల్ తూర్పు నియోజక వర్గ సీనియర్ నాయకులు ధర్నా ను విజయవంతం చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్పోరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బసవరాజు శ్రీమన్ కుమార్ గోరంట్ల రాజు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గండూరి ట్రస్ట్ ఆధ్వర్యంలలో ఉచిత జనరల్ వైద్యం మరియు కంటి చికిత్స



**సూర్యాపేట, అక్షితప్రతినిధి :**

ఏప్రిల్ నెల 20 వ తేది ఆదివారం విద్యానగర్ 45 వ వార్డు లోని గండూరి జానకమ్మ - రామస్వామి వాటర్ ప్లాంట్ నందు, శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర నిలయం, పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య, ఇతర ఆరోగ్య పరిక్షలు నిర్వహించబడునని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు . గురువారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం నేడు అనేక ఆరోగ్య సమస్యలకు సరైన చికిత్స అందిస్తుందని అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు వరకు ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా వైద్య పరిక్షలుఉచితంగా అందిస్తారనిఅన్నారు.సూర్యాపేట పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పవన్ కుమార్, మీలా వంశి, ముద్ద బిక్షపతి యాదవ్, పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో వ్యక్తి మృతి



**నిజాంపేట్ అక్షిత న్యూస్:**

నిజాంపేట్ మండలం శాకాపూర్ గ్రామానికి చెందిన గడ్డమీద ది అశోక్ (35) ఉదయం ట్రాక్టర్లో గోదం ధాన్యాన్ని తరలిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ పై ఉన్న లక్ష్మయ్య, బాలరాజు కి తీవ్ర గాయాలు కాగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే గారు

నిజాంపేట్ అక్షిత న్యూస్:

నిజాంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు మరియు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సాయి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి, అంజిరెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి,మాజీ తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి...!

### ఇందిరమ్మ కమిటీలచే అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలి...!!

### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి...!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ పథకాల అమలనువ్వ చేయడం లో వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.గురువారం, జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, తాగునీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ, పింఛన్లు, కుక్క కాటు నివారణ, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, గత జనవరి 26న ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.జిల్లా లోని అన్ని మండలాలలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఈపథకాన్ని అమలు చేయడం జరిగిందని, అలాగే ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన 3500 ఇళ్ల కోసం అర్హత కలిగిన వారినే ఎంపిక చేయాలని, జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని తేల్చి చెప్పారు. మండల స్థాయిలో, పురపాలికల్లో ఇందిరమ్మ కమిటీల/వార్డు కమిటీల ద్వారా ఈ నెల 18 నుంచి 21 వరకు ఎంపీడీవోలకు చేరే దరఖాస్తుల జాబితా ప్రకారంగా లబ్ధిదారులను గుర్తించాలని, 22వ తేదీ నుంచి గుర్తించిన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి, ప్రస్తుతం వారు ఉంటున్న ఇంటిని, పైకప్పును పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. మే 2న గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అర్హుల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మే 3 నుంచి 5 వరకు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఆ తదుపరి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

# విద్యా వ్యాప్తి, పట్టణ ప్రగతిలో అంజయ్య సేవలు చిరస్మరణీయం...!

### ఏ.బి.వి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అంజయ్య పేరు పెట్టాలని అభిమానుల సూచన...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణ ప్రగతి తో పాటు ఈ ప్రాంతంలో విద్యా వ్యాప్తి కి కృషి చేసిన ప్రిన్సిపాల్ అంజయ్య సేవలు చిరస్మరణీయం అని పలువురు వక్తలు కొనియాడారు. ఈ నెల 6 న మృతి చెందిన కాసం అంజయ్య దశదిన కర్మ, సంతాప సభ గురువారం ఉదయం గాయత్రి గార్డెన్స్ ఆవరణలో జరిగింది. లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు వై. సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యాహరించిన పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశుములు... అంజయ్య జీవన ప్రస్థానం గురించి వివరించారు. జనగామ ఏ బి వి ప్రభుత్వ డిగ్రీ కళాశాల దివంగత మంత్రి వర్యులు ఎన్. యేతిరాజా రావు చైర్మన్ గా తోలుత ప్రయివేట్ గా ప్రారంభం అయి ఏయిడెడ్ కళాశాల ఆ తర్వాత ప్రభుత్వ కళాశాలగా ఎదగడంలో అంజయ్య కృషి ఉందని వక్తలు కొనియాడారు. అలాగే పట్టణ పురోభి వృద్ధికి సంభందించి ప్రత్యేకించి, హిందీ శిక్షణ కళాశాల స్థాపనతో పాటు, ఏబివి ఉన్నత పాఠశాల అధ్యక్షునిగా, గ్రాందాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా, హిందీ ప్రేమి మండలి అధ్యక్షునిగా ఇంకా గీతాశ్రమం, సరస్వతి శిశు మందిర్, ఈ ప్రాంతంలో నెలకొల్పిన విద్యాశంస్థలకు తన వంతు సహాకారం అందించి ప్రోత్సహించారు. లయన్స్ సంస్థ వేదికగా అనేక సేవా కాసర్యాలకు శ్రీకారం చుట్టీ ఆ సంస్థ వ్యాప్తి విశేషంగా కృషి చేసిన అంజయ్య సేవలు చిరస్మరణీయం అని పలువురు లయన్స్ నాయకులు, తక్షణ పూర్వ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య అన్నారు. తోలుత కాకతీయ విశ్వ విద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వంగాల గోపాల్ రెడ్డి, అంజయ్య సమాకాలీకుడు విశ్రాంత ఆచార్యుడు ఎస్. ఎం. రెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమాండ్ల రాజీ రెడ్డి, మాజీ చైర్మన్ డా. గుర్రం శ్రీనివాస రెడ్డి అంజయ్య చిత్రపటానికి పూల మాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సభలో పాల్గొన్న బంధు మిత్రులు, లయన్స్, హిందీ ప్రేమిమండలి, ఆవోపా, వైశ్య మహాసభ నాయకులు పాల్గొని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. విశ్రాంత లెక్చరర్ మాచర్ల రాములు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల అబ్బువృద్ధికి ఎనలేని కృషి చేసినతొలి ప్రిన్సిపాల్ అంజయ్య స్మారక కళాశాల గా నామకారణం చేయాలని ప్రభుత్వాన్ని కోరాలని ప్రత్తిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. అడ్వకెట్, హిందీ ప్రేమిమండలి ప్రస్తుత అధ్యక్షుడు వి. ప్రసాద రావు మాట్లాడుతూ... సంతానలేమిని ఎన్నడూ లోటుగా భావించని అంజయ్య తన తమ్ముళ్ళని కుమారులుగా భావించి చూసుకున్న ధన్యజీవి అన్నారు. అంజయ్య సేవలను గుర్తు చేస్తూ ప్రసంగించిన వారిలో లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ పి. హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి. లవకుమార్ రెడ్డి, తమ్మీర లక్ష్మీ నరసింహా రావు, పబ్బ రవీంద్రనాథ్ గుప్తా వివిధ సంస్థల నాయకులుప్రొఫెసర్ శంకరయ్య, ప్రొఫెసర్ రమణయ్య, పజ్జూరి గోపయ్య, టి. వెంకట్ నారాయణ, సిహెచ్ వెంకట రమణ రెడ్డి, రామిని శ్రీనివాసులు, దోసపాటి శ్రీనివాస్, ఖమ్మం విశ్వశ్వర్రావు, వరంగల్ పిన్నా శివకుమార్ తదితరులు ప్రశాంగించారు. బంధువులు, మిత్రులు, డిగ్రీ కళాశాల అధ్యాపాకులు, సిబ్బంది, అనేకమంది అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొని అన్నయ్య ఆత్మ శాంతి కి, మాకు ఓదార్పు పలికిన ప్రఒక్కరికి అంజయ్య సోదరులు విజయకుమార్, రవి కుమార్, వినోద్ కుమార్, తెలిపారు.

# సర్వీస్ రోడ్డు వచ్చే వరకు పోరు

### సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి



**అక్షిత న్యూస్ వేములపల్లి:**

మండల కేంద్రంలో అద్దంకి- నార్కట్ పల్లి రహదారి కి ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు మా పోరాటం ఆగదని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో రాష్ట్ర రహదారి కిరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని గురువారం అద్దంకి- నార్కెట్ పల్లి ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా మిర్యాలగూడ దామరచర్ల సిపిఐ పార్టీ కార్యదర్శిలతో కలిసిఅయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఈ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డప్పటికీ సర్వీస్ రోడ్డు నిర్మించే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. గత రెండు నెలల్లోనే మండల కేంద్రానికి చెందిన సుమారు ఆరుగురు వ్యక్తులు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారన్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఈ రహదారి వెంట ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు, మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు సిపిఐ పార్టీ మరింత బలంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ దామరచర్ల సిపిఐ పార్టీ కార్యదర్శులు ఎండి సయ్యద్, లింగా నాయక్,రైతు సంఘం కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కౌన్సిల్ మెంబర్ వల్లంపట్ల వెంకన్న, సీనియర్ నాయకులు రంగారెడ్డి కొర్ర శ్రీనివాస్, నాయక్ కార్మిక సంఘం నాయకులు పుట్టల కృష్ణయ్య, సిపిఐ నాయకులు పెదపంగ ఆనందం, మాతంగి సత్యం, బస్కా పరమేష్, జడ భీమయ్య ,సంపతి మహేష్, వలంపట్ల సుధాకర్,నెహ్రూ నాయక్ గుడుగుంట్ల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో ముందస్తు బడిబాట కార్యక్రమం




**అక్షిత న్యూస్, నడిగూడెం:**

నడిగూడెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం ఉపాధ్యాయులు రామాపురం,చాకిరాల గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉపేందర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరి ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సకల సౌకర్యాలను పొందాలని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో అనేక రంగాలలో అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామదాసు, రాంబాబు, సుధాకర్, వీరబ్రహ్మం, శ్రీనివాసరావు, రమేష్, జానీబేగం, సిఆర్పి గురుస్వామి ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోతులను నివారించి రైతు పంట పొలాలను కాపాడాలి

**తిరుమలగిరి ,అక్షిత ప్రతినిధి:-**



తిరుమలగిరి పట్టణ మండల కేంద్రంలో కోతుల వల్ల అనేక మంది రైతులు పంట నష్టపోతారు కోతులు విపరీతంగా పెరగటం వల్ల ఇండల్లో జొరబడి ఇంటి సామాన్లు ఆగం చేస్తున్నాయి బాట వెంట విద్యార్థులు స్కూలుకు వెళ్లలేని పరిస్థితి కోతులు విపరీతంగా పెరిగిపోయి రైతులు ఏ పంట వేయలేని పరిస్థితి వేరుశెనగ కందులు పెసలు మినుములు నువ్వులు సద్దలు జొన్నలు అనేక పంటలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కోతులను నివారించకపోతే రానున్న రోజుల్లో మనుషులను కూడా బతకనివ్వని పరిస్థితి ఏర్పడింది

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఒపిఎస్ పునరుద్ధరణ కోసం పోరాడదాం

## సంపాదకీయం...

గత ఆగస్టులో కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూనిఫైడ్ ఫెన్షన్ స్కీం-యు.పి.ఎస్)ను అమలు చెయ్యాలని తీర్మానించింది. అప్పట్లోనే సిఐటియు ఇది 'మోసపూరిత పథకం' అని విస్పష్టంగా ప్రకటించింది. 2025 జనవరి 25వ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యు.పి.ఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను పరిశీలిస్తే సిఐటియు నాడు చేసిన ప్రకటన అక్షర సత్యమని రుజువయ్యింది. తాజా గెజిట్ నోటిఫికేషన్‌లోని రెగ్యులేషన్లు చదివితే ఈ పథకం ఎంత మోసపూరితమైనదో అర్థమ వుతుంది. ఈ పథకం పూర్తిగా 'స్వయం నిధుల'తో ఏర్పాటవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అంటే ప్రభుత్వం ఈ పథకానికి ఎలాంటి నిధులు కేటాయించదని స్పష్టం అవుతుంది. ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే రిటైరయిన ఉద్యోగులకుగానీ, వారి కుటుంబాలకుగానీ సంప్రదాయ రూపంలో పెన్షన్ చెల్లించరు. ఆ యా ఉద్యోగులు ఈ పథకం కింద దాచుకున్న వ్యక్తిగత జమల మొత్తాన్నే నెలసరి పెన్షన్‌గా విభజించి చెల్లిస్తారు.నేషనల్ పెన్షన్ స్కీం కింద ఉద్యోగులు తమ మూల వేతనం ప్లస్ కరువు భత్యం మీద 10 శాతం మొత్తాన్ని చెల్లిస్తే ప్రభుత్వం తన వాటాకి 14 శాతం మొత్తాన్ని చెల్లిస్తుంది.




ఇలా నెల నెలా 24 శాతం మొత్తంగా చేసిన జమలు, మార్కెట్లో మదుపు చేసిన మూలంగా పెరిగిన మొత్తం ఏదన్నా ఉంటే ఈ రెండు మొత్తాలే ఈ ఉద్యోగికి ఉన్న సంపద. రిటైర్మెంట్ నాటికి ఇందులో 60 శాతం సొమ్మును ఉద్యోగి వెనక్కి తీసుకోవచ్చు. మిగిలిన 40 శాతాన్ని 'యాన్యుటి పథకాల్లో' మదుపు చేసి నెలకు ఇంత మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లిస్తారు. దీని మీద కరువు భత్యం చెల్లింపులు ఉండవు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌లో ఉన్నట్లు 1/3వ వంతు పెన్షన్ అమ్ముకుని ఏక మొత్తం స్వీకరించడానికి ఉండదు. అలాగే 80 ఏళ్ల వయసు తర్వాత అదనపు పెన్షన్ చెల్లించే అవకాశమూ లేదు. పే కమిషన్ అనంతరం పెన్షన్‌ని 'రివైజ్' చేసేదీ ఉండదు. ఒకవేళ పెన్షనర్ మరణిస్తే అతని/ఆమె కుటుంబానికి యాన్యుటీల రూపంలో బిగబట్టిన 40 శాతం మొత్తాన్ని తిరిగి చెల్లించేసి చేతులు దులిపేసుకుంటారు. ఏ రకంగా చూసినా నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్) పాత పెన్షన్ పథకంతో పోలిస్తే నష్టదాయకమైనదే. మోడీ ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారం ద్వారా ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్)లో ఉద్యోగి వాటా అదే 10 శాతంగా ఉంటుంది. కానీ యాజమాన్యం వాటా 14 నుండి 10 శాతానికి తగ్గించారు. ఈ 20 శాతం మొత్తాన్ని అసలు మొత్తం హారతి కర్పూరంలా హరించుకుపోయినా ఎవరూ బాధ్యత వహించని రీతిలో మార్కెట్‌లో మదుపు చేస్తారు. ఈ పెట్టుబడి మీద లాభం వస్తే ఉద్యోగి నిధికి జమ చేస్తారు. ఈ పెన్షన్ నిధులను పి.ఎఫ్.ఆర్.డి.ఎ సూచించిన ఏవైనా మూడు క్యాటగిరీలలో ఉద్యోగి ఇచ్చిన అభ్యర్థన మేరకు జత చేస్తారు. ఉద్యోగి తన సర్వీసు మొత్తంలో మూడు సార్లు ప్రతి దఫా 20 శాతం మొత్తానికి మించకుండా స్వంత అవసరాల కోసం 'విత్ డ్రా' చేసుకోవచ్చు.ఈ ఏకీకృత పెన్షన్ పథకానికి ప్రభుత్వం తన వాటాగా 8.5 శాతం నిధులు చెల్లిస్తుంది. ఇది కార్పస్ నిధిగా ఉంటుంది. ఇందులో కొంత మొత్తాన్ని పి.ఎఫ్.ఆర్.డి.ఎ కొత్తగా సూచించిన 'బెంచ్ మార్క్ కార్పస్ ఫండ్'కి జమ చెయ్యాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఎ ఈ కార్పస్ కింద నిధులు సేకరించడానికి వేసిన లెక్కలన్నీ ఏకపక్షంగా, ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి.అరవయ్యేళ్ళ తరువాత రిటైరయిన ఉద్యోగులకు నిర్దేశిత మొత్తాలు పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే పాత పెన్షన్ పథకంలో అయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులురిటైరయ్యే నాటికి పదేళ్ళ సర్వీసు పూర్తి చేసినా లేక ఇరవయ్యేళ్ళ సర్వీసు పూర్తి చేసి వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నా చివరి నెల జీతంలో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏకీకృత పెన్షన్ పథకంలో పాతికేళ్ళ పాటు సర్వీసు చేస్తేగానీ చివరి 12 నెలల జీతం సగటులో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లించరు. పాతికేళ్ళ పాటు సర్వీసు చేసినంత మాత్రాన ఆటోమేటిగ్గా 50 శాతం మొత్తం పెన్షన్‌గా వస్తుందనే గ్యారంటీ లేదు.ఆ రకంగా 50 శాతం పెన్షన్ రావాలంటే పాతికేళ్ళ సర్వీసు పూర్తి చెయ్యడంతో పాటు రిటైరయిన ఉద్యోగి ఖాతాలో నిల్వ ఉన్న నిధి పి.ఎఫ్.ఆర్.డి.ఎ నిర్దేశించిన 'బెంచ్ మార్క్ కార్పస్' మొత్తానికి సమానంగా ఉండాలి. ఒకవేళ ఉద్యోగి నిల్వ ఖాతా ఈ బెంచ్ మార్క్ కార్పస్‌కు ఎంత తక్కువ అయితే అంత మొత్తాన్ని ఉద్యోగి చెల్లిస్తేనే పెన్షన్ చెల్లిస్తారు. దానికి తోడు సదరు ఉద్యోగి తన వ్యక్తిగత కార్పస్' నుండి నిధులన్నీ 'పూల్ కార్పస్' లోకి బదిలీ చెయ్యడానికి అంగీకరించాలి. ఒకసారి ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నుండి నిధులు 'పూల్ కార్పస్' లోకి మళ్ళితే ఆ నిధులు సదరు ఉద్యోగికి గానీ లేదా ఉద్యోగి మరణానంతరం నామినీకి గానీ చెల్లించరు. అంటే పాతికేళ్ళ పాటు ఉద్యోగి రూపాయి రూపాయిగా కూడబెట్టుకున్న నిధులను 'పూల్ కార్పస్' పేరిట స్వాహా చేసేస్తారు. ఇంతకన్నా దుర్మార్గం వేరొకటి ఉంటుందా?ఒకవేళ ఉద్యోగి వ్యక్తిగత కార్పస్‌లో మొత్తం బెంచ్‌మార్క్ కార్పస్‌లో 80 శాతంగా ఉంటే సదరు ఉద్యోగికి అందులో 50 శాతం అంటే 80లో సగం 40 శాతమే పెన్షన్ లభిస్తుంది. ఉద్యోగి వ్యక్తిగత కార్పస్‌లో హెచ్చుతగ్గులకు కారణం ఆ నిధులను మార్కెట్‌లో పెట్టుబడులుగా పెట్టడమే కదా. నష్టాలు వస్తే ఆ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి కదా. కానీ ప్రభుత్వాలు ఏ మాత్రమూ బాధ్యత వహించడానికి సిద్ధంగా లేదు. అదేంటి కనీస పెన్షన్ రూ.పదివేలు గ్యారెంటీగా చెల్లిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించిందిగా అనేగా మీ సందేహం. దానికీ ఒక తిక్క లెక్క ఉంది. ఏ రిటైరైన ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నిధి బెంచ్ మార్క్ కార్పస్ నిధికి సమానంగా ఉన్నదో అలాంటి ఉద్యోగులు తమ వ్యక్తిగత కార్పస్ ఖాతాలో వున్న మొత్తాన్ని పూల్ కార్పస్‌కి బదిలీ చేయడానికి అంగీకరిస్తేనే కనీస నెలసరి పెన్షన్ రూ.పది వేలు చెల్లిస్తారు. కానీ సదరు ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నుంచి పూల్ కార్పస్‌కి బదిలీ అయిన నిధుల మొత్తంలో నయా పైసా కూడా సదరు ఉద్యోగికి గానీ, తన మరణానంతరం నామినీకి గానీ చెల్లించరు. అదీ కనీస పెన్షన్ రూ.పది వేలు పథకంలోని మతలబు.ఏకీకృత పెన్షన్ పథకంలో ఉద్యోగి తన భవిష్యత్ నిధి మొత్తం నుండి సర్వీసు మొత్తంలో మూడు సార్లు, ఒక్కోసారి 20 శాతానికి మించకుండా సొంత అవసరాల కోసం విత్‌డ్రా చేసుకోవచ్చున్న వెసులుబాటు ఉన్నది కదా. అలా ఉద్యోగి ఎవరన్నా మూడుసార్లుగా 20 శాతం చొప్పున మొత్తం 60 శాతం నిధిని వెనక్కి తీసుకుంటే మిగిలిన మొత్తంలో 40 శాతాన్నే పెన్షన్‌గా చెల్లిస్తారు. ఇలాంటి సందర్భాల్లో కనీస పెన్షన్ రూ.పది వేలు చెల్లించాలి అనే నిబంధన వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేస్తున్నది.

## న్యాయవాదులపై దాడులను ఖండిస్తూ విధులు బహిష్కరణ



కోదాడ అక్షిత ప్రతినిధి

సూర్యాపేటలో న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడిని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాదుల పై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, షేక్ కరిముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి, మురళి, నయీమ్, పాల్గొన్నారు.

## ఆంధ్ర బెల్లం ఛాయ్ లోగో ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ఆంధ్రఛాయ్ ఫ్రాంచెస్ పున్న దినేష్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

డిండి/ అక్షిత ప్రతినిధి :




డిండి పట్టణానికి చెందిన పున దినేష్ యువత స్వయం శక్తితో ఎదగాలని ఇటీవలే తెలంగాణ రాష్ట్ర లో బెల్లం చాయ్ ఏర్పాటుచేసి తెలంగాణలో ఫ్రాంచెస్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఆంధ్ర బెల్లం ఛాయ్ వాల్ పోస్టర్ ను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వర్యులు వాసం శెట్టి సుభాష్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఎవరి మీద ఆధారపడకుండా స్వంతగా వ్యాపార రంగంలో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేష్ నేత,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

-అందరికీ అండగా ఉంటాం. బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది

-బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి

-పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశం లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకం లో జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల ఐదువందల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటమలు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పాలేరు లోఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపీ నామ నాగేశ్వరావు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్ల%శీ% వేణుగోపాల్, ఉన్న%శీ% బ్రహ్మయ్య, వేముల వీరయ్య గారు, మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ముగ్గురు క్రికెటర్లపై వేటు వేసిన బీసీసీఐ

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ బృందంలో ముగ్గురిపై బీసీసీఐ వేటు వేసింది. అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలె ఆస్ట్రేలియాలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు పేలవ ప్రదర్శన, డ్రెస్సింగ్ రూమ్ లీక్‌ల నేపథ్యంలో ముగ్గురి వేటు పడినట్లు తెలుస్తోంది.ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమై 1–3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఫలితంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ సిరీస్?లో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచారు. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే ఆటతీరుపై సమీక్ష చేపట్టిన బీసీసీఐ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. రాహుల్ ద్రవిడ్ అనంతరం భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత తనకు సహాయం అందించేందుకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు, బౌలింగ్ కోచ్‌ను తీసుకున్నాడు. అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్ ఆటగాడు రైన్ టెన్ దస్కతేను అసిస్టెంట్ కోచ్‌లుగా పెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్? మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపికచేసుకున్నాడు. అయితే, ఫీల్డింగ్ కోచ్‌గా అంతకుముందున్న దిలీప్‌ను కొనసాగించాడు. నాయర్?, దస్కతే ఇద్దరూ గంభీర్?తో కలిసి ఐపీఎల్?లో కోల్?కతా నైట్ రైడర్స్? జట్టుతో కలిసి పనిచేశారు. అయితే, తాజా నిర్ణయంపై గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గంభీర్? కచ్చితంగా సపోర్ట్ స్టాఫ్ కావాలంటే బీసీసీఐ ఏం చేస్తుందో వేచి చూడాలని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాక్ ఇచ్చిన బీసీసీఐ

**అక్షిత ప్రతినిధి :**



ఢిల్లీ క్యాపిటల్స్ బుధవారం సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. అయితే ఈ మ్యాచ్ తర్వాత బీసీసీఐ ఢిల్లీ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై భారీ జరిమానా విధించింది. మ్యాచ్ జరుగుతున్న టైంలో అంపైర్‌తో ఆయన వాదించారు, ఆ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో చర్యలు తీసుకున్న బీసీసీఐ మునాఫ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరినామా విధించింది. ఐపీఎల్ విడుదల చేసిన ప్రకటనలో," బుధవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ సమయంలో ఐపీఎల్ నియమాలను ఉల్లంఘించినందుకు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. అతనికి ఒక డిమెరిట్ పాయింట్ కూడా ఇచ్చారు. ఆట స్ఫూర్తికి వ్యతిరేకంగా మునాఫ్ పటేల్ ఆర్టికల్ 2.20 కింద లెవెల్ 1 నేరం చేసినట్లు అంగీకరించాడు. మ్యాచ్ రెఫరీ శిక్షను అతను అంగీకరించాడు. నియమాల లెవెల్ 1 ఉల్లంఘనకు, మ్యాచ్ రెఫరీ తీర్పే ఫైనల్."వీడియోలో మునాఫ్ పటేల్ నాలుగో అంపైర్‌తో ఏదో విషయం గురించి అసంతృప్తిగా ఉన్నట్లు, బిగ్గరగా వాదించినట్లు కనిపిస్తోంది. మునాఫ్ బౌండరీ లైన్‌లో కూర్చొని ఉన్నాడు, ఢిల్లీ ఆటగాళ్ళు కొందరు డ్రింక్ బాటిల్స్‌తో నిలబడి ఉన్నారు. డ్రింక్స్‌తో ఆటగాళ్లను గ్రౌండ్‌లోకి అనుమతి ఇవ్వకపోవడంపై మునాఫ్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగినట్టు తెలుస్తోంది. వాళ్ల ద్వారా కీలకమైన సందేశాన్ని మైదానంలో ఉన్న కెప్టెన్‌కు చేరవేయాలనుకున్నాడు కానీ అది వీలుపడలేదు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ తమ అద్భుతమైన బౌలింగ్ ద్వారా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. రాజస్థాన్ చివరి ఓవర్‌లో గెలవడానికి 9 పరుగులు అవసరం, కానీ స్టార్క్ భయంకరమైన బౌలింగ్‌తో జట్టు విజయాన్ని అడ్డుకున్నాడు. ఆ తర్వాత జరిగిన సూపర్ ఓవర్‌లో స్టార్క్ కేవలం 11 పరుగులు ఇచ్చాడు, దాన్ని ఢిల్లీ 4 బంతుల్లో ఛేదించి అద్భుతమైన విజయం సాధించింది.సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ రాయల్స్ ను ఢిల్లీ క్యాపిటల్స్ ఓడించింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, ఢిల్లీ మొదట ఆడి 188 పరుగులు చేసింది, దానికి ప్రతిస్పందనగా యశస్వి జైస్వాల్, నితీష్ రాణా రాజస్థాన్ జట్టు తరపున అర్ధ సెంచరీలు సాధించారు. కానీ తర్వాత బ్యాటర్లు సరిగా ఆడకపోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 188 పరుగులు మాత్రమే చేయగలిగింది. అటువంటి పరిస్థితిలో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. దీనిలో రాజస్థాన్‌ను ఢిల్లీ 2 పరుగుల తేడాతో ఓడించింది.మ్యాచ్ తర్వాత మాట్లాడిన సంజూ సామ్‌సన్ మాట్లాడుతూ.. ఈ ఓటమిపై ప్రభావం ఎలా ఉంటుందో రేపు చూద్దామన్నాడు. నిజంగా బాగా బౌలింగ్ చేసామని. అయితే ఢిల్లీ కొన్ని సార్లు ఆధిపత్యం చూపిందని తెలిపాడు. మ్యాచ్ ఇలా సూపర్ ఓవర్ రావడానికి బౌలర్లు, ఫీల్డర్లదే క్రెడిట్ అన్నారు. కచ్చితంగా గెలుస్తామని అనుకున్న టైంలో స్టార్క్ వేసిన ఓవర్ మ్యాచ్‌ను మార్చేసిందని అభిప్రాయపడ్డాడు. సూపర్ ఓవర్‌కు మ్యాచ్ వచ్చేసరికి గట్టిగానే కొట్టాలని నిర్ణయించాం. కానీ అంతకంటే కఠినమైన ప్లాన్ వాళ్ల వద్ద ఉంది. మా నుంచి మ్యాచ్‌ను స్టార్క్ లాక్కున్నాడని అన్నాడు.



# ఆర్థిక మాంద్యం భయాలు..

**దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ హైకి బంగారం ధరలు**

**పుత్తడి రూ.98,100**

**ఒక్కరోజే రూ.1,650 ఎగబాకిన రేటు**

**దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ హైకి ధరలు**

**అంతర్జాతీయంగా ఔన్స్ గోల్డ్ 3,318 డాలర్లకు**

**పసిడి ధరల పరుగులకు పట్టపగ్గాల్లేకుండాపోతున్నాయి.**

**అక్షిత ప్రతినిధి :**

కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరతీసిన ప్రతీకార సుంకాలు.. ప్రపంచవ్యాప్తంగా స్టాక్, బాండ్ మార్కెట్లలో తీవ్ర అలజడులను సృష్టిస్తున్నాయి. ఈ ఒడిదుడుకుల నుంచి తప్పించుకొనేందుకు మదుపరులు తమ పెట్టుబడులను పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారని, ఇటీవలికాలంలో ధరలు ఇలా ఉరకలు వేయడానికి ప్రధాన కారణం అదేనని మార్కెట్ నిపుణులు ప్రస్తుత ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.ఈ నెల 11న తులం ధర ఏకంగా రూ.6,250 ఎగిసిన విషయం తెలిసిందే. ఇప్పటిదాకా భారతీయ మార్కెట్లలో ఒక్కరోజే ఈ స్థాయిలో పెరగడం అదే మొదటిసారి. మరోవైపు ఈ ఏడాది మొదలు పసిడి ధర దేశీయం గా 10 గ్రాములు రూ.19,150 లేదా 24 శాతం ఎగిసింది. గత ఏడాది డిసెంబర్ 31న తులం రేటు రూ.78,950 వద్ద ముగిసింది.

## హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ పుత్తడి ధరలు దౌడుతీస్తున్నాయి. 24 క్యారెట్ 10 గ్రాముల విలువ రూ.990 పెరిగి రూ.96,170కి చేరింది. అలాగే 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా నగల బంగారం) రేటు రూ.950 అందుకుని రూ.88,150 వద్ద నిలిచింది. ధరలు క్రమేణా పెరుగుతూపోతున్న నేపథ్యంలో అమ్మకాలతో సంబంధం లేకుండా జ్యుయెల్లర్స్, రిటైలర్ల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వస్తున్నదని బులియన్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,900 పెరిగి రూ.99,400ను తాకింది. సాధారణ కొనుగోలుదారులతోపాటు ఇండస్ట్రీ వర్గాల నుంచి ఆదరణ వస్తుండటం కలిసొస్తున్నదని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## గ్లోబల్ మార్కెట్‌లో..

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం, వెండి ధరలు దూసుకుపోతున్నాయి. ఔన్స్ గోల్డ్ రేటు గరిష్ఠంగా 3,318 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి 32.86 డాలర్లుగా నమోదైంది. కాగా, అమెరికా–చైనా మధ్య పరస్పర సుంకాలు పెరిగినకొద్దీ గోల్డ్ రేట్లు పరుగులు పెడుతూనే ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ మార్కెట్‌లో తులం లక్ష రూపాయల మార్కును చేరే సమయం ఎంతో దూరంలో లేదన్న అంచనాలు వినిపిస్తున్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# చైనాపై 245 శాతం టారిఫ్..

**అమెరికా బెదిరింపులకు భయపడేది లేదంటున్న డ్రాగన్**

**మరో 100 శాతం సుంకాలు విధించిన అమెరికా**

**ఇరు దేశాల మధ్య తీవ్రరూపం దాల్చిన వాణిజ్య యుద్ధం**

**చర్చలకు ట్రంప్ ఆఫర్.. చైనాకు నూతన వాణిజ్య దూత**

**వాషింగ్టన్/బీజింగ్, అక్షిత ప్రతినిధి :**

అమెరికా–చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. పరస్పరం ప్రతీకార సుంకాలతో ఇరు దేశాలు తగ్గేదేలే అంటున్నాయి. తాజాగా చైనా నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై మరో 100 శాతం అదనపు సుంకాలు వచ్చిపడ్డాయి. ఈ మేరకు అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారిక ఆదేశాలు జారీ చేసినట్టు వైట్‌హౌజ్ వర్గాలు బుధవారం ప్రకటించాయి. దీంతో చైనాపై సుంకాల భారం 245 శాతానికి చేరినైట్టైంది. మంగళవారం రాత్రే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోగా.. అమెరికాకు చెందిన బోయింగ్ విమానాలను చైనాకు చెందిన ఏ విమానయాన సంస్థ తీసుకోవద్దని జిన్‌పిన్ సర్కారు హుకుం జారీ చేసిన నేపథ్యంలోనే ఈ సుంకాల పెంపు చోటుచేసుకున్నది. ఆయా దేశాల సుంకా లతో దిగాలుపడిన అమెరికా ఆర్థిక వ్యవస్థకు పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా.. ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రతీకార సుంకాలకు రెండు వారాల క్రితం తెరతీసిన విషయం తెలిసిందే. అయితే ఇంటా–బయట ఆందోళనలు చెలరేగడం, మదుపరుల భయాలతో స్టాక్–బాండ్ మార్కెట్లు భీకర నష్టాల్లోకి జారుకోవడంతో వెనక్కితగ్గిన ట్రంప్ సర్కారు.. 90 రోజులపాటు సుంకాల అమలును వాయిదా వేసింది. కానీ చైనాకు మాత్రం ఈ ఊరట దక్కలేదు. అమెరికా సుంకాలకు దీటుగా స్పందించడమే కారణం. ఇక భారత్‌సహా అనేక దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు ప్రయత్నిస్తుండగా, బంతి చైనా కోర్టులోనే ఉందని, ట్రేడ్ వార్‌కు ముగింపు పలకాలో.. వద్దో ఆ దేశమే తేల్చుకోవాలని ట్రంప్ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ట్రంప్ బెదిరింపులకు భయపడేది లేదని చైనా తెగేసి చెప్తున్నది. ఇప్పటికే చైనాలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై 125 శాతం సుంకాలను అమల్లోకి తెచ్చిన జిన్‌పిన్ సర్కారు.. విదితమే.

# మందు బాబులకు అడ్డగా మారిన డిండి అగ్రికల్చర్ వ్యవసాయ క్షేత్రం



**డిండి / అక్షిత ప్రతినిధి :**

మందు బాబులకు అడ్డగా మారిన డిండి అగ్రికల్చర్ ఫామ్ అగ్రికల్చర్ ఫామ్ లో మందు బాబులు మద్యం సేవించి మద్యం బాటిల్ ఎక్కడ పడితే అక్కడ వేశారు వ్యవసాయ క్షేత్రంలో మద్యం సేవించడం అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందా లేక అధికారుల పట్టింపు లేకనే ఇలా జరుగుతుందా అగ్రికల్చర్ ఫామ్ లో విచ్చలవిడిగా మద్యం సేవించి కాళీ బాటిల్ వేయడంతో పాటు వాటిని పగలగొడుతున్నారు వ్యవసాయ క్షేత్రంలో మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# పరకాలలో పోలీసులకు పట్టుబడిన గంజాయి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

పరకాల పట్టణంలో గంజాయి విక్రయిస్తూన్న ముగ్గురు వ్యక్తులను పరకాల పోలీసులు అరెస్ట్ చేశారు 3లక్షల5వేల 900రూపాయల విలువ గల 6కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరకాల, ఒడిషా, ఉత్తరప్రదేశ్ లకు చెందిన నిందితులు ఒడిషా గంజాయి తక్కువ ధరకు కొని పరకాల పట్టణంలో అధిక ధరకు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారని పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు.

# ఆంధ్ర బెల్లం ఛాయ్ లోగో ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

## ఆంధ్రఛాయ్ ఫ్రాంచెస్ పున్న దినేష్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి




**డిండి/ అక్షిత ప్రతినిధి :**

యువత స్వయం శక్తితో ఎదగాలని డిండి పట్టణానికి చెందిన పున దినేష్ తెలంగాణ రాష్ట్ర లో బెల్లం చాయ్ ఏర్పాటు చేసి తెలంగాణలో ఫ్రాంచెస్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఆంధ్ర బెల్లం ఛాయ్ వాల్ పోస్టర్ ను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వర్యులు వాసం శెట్టి సుభాష్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఎవరి మీద ఆధారపడకుండా స్వంతగా వ్యాపార రంగంలో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్ నేత,సాయి తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకం వరి ధాన్యం

నాంపల్లి, అక్షిత న్యూస్:

వ్యవసాయ శాఖ అనుబంధంగా నాంపల్లి మండల్ ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లాల దగ్గరనే వరి ధాన్యం ఎండబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి పూదరి పురుషోత్తం సీఈవో మాధవరెడ్డి డైరెక్టర్లు గొల్ల బోయిన వెంకటయ్య, రెడ్డి మల్ల రాములు, సిల్వర్ చంద్రశేఖర్, నల్ల గాసు లింగస్వామి, చిరుమావుల్ల గిరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాలు మారిన కార్మికుల కష్టాలు మారడం లేదు..

## సరైన సమయంలో జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పారిశుద్ధ కార్మికులు.. కాంగ్రెస్ పాలనలో కార్మికులకు కష్టాలు.. తేరే నా..? సిఐటియు దుండిగల్ గండిమైసమ్మ మండల కన్వీనర్ బొడిగె. లింగస్వామి....

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుండి సరైన సమయంలో జీతాలు రాకపోవడంతో కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈరోజు దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ముందు



సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ లింగస్వామి గారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కార్మికులు కష్టాలు పడుతున్నారని సరియైన సమయంలో జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు దుండిగల్ మున్సిపల్ లో పనిచేసే కార్మికులకు ఈనెల 17వ తారీకు వచ్చిన జీతం రాలేదని కార్మికులు ఇంటి కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు చిన్న చిన్న అప్పులు కట్టలేక పొదుపు గ్రూపులు కట్టలేక నిత్యవసర వస్తువులు కొనలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు తక్షణమే కమిషనర్ గారు స్పందించి వారి జీతాలు వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఒకటో తారీకున ఉద్యోగులకు



వేతనాలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని తెలిపారు కానీ దుమ్ము ధూళి మురికిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు రావలసిన బట్టలు చెప్పులు సబ్బులు కొబ్బరి నూనెలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇవన్నీ విషయాలను కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లగా ప్రతినెల 5వ తేదీ వరకు జీతాలు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా తొందర్లోనే సబ్బులు బట్టలు, కార్మికులకు రావాల్సిన సౌకర్యాలని ఇస్తానని తెలిపారు ఈ ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ .సురేందర్ .ఎల్లయ్య .బాబు. స్వరూప.రేణుక. భవాని. కృష్ణవేణి. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు..

# కిశోర్ పై దాడి అమానుషం





**మిర్యాలగూడ ఏప్రిల్ 17 అక్షిత ప్రతినిధి :**

న్యాయవాది కిశోర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ, నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడలో కోర్టుల విధులను న్యాయవాదులు బహిష్కరించి కోర్టు ముందు మిర్యాలగూడ - కోదాడ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇక నైనా కళు తెరిచి రోజు రోజుకు లాయర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఇటివల పెరిగిన దాడుల వలన న్యాయవాదులకు రక్షణ కరువైందనే విషయాన్ని గ్రహించి వెంటనే న్యాయ వాదుల పరిరక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ వారు రాష్ట్ర ప్రభుత్వనికి మెమొరాండం ఇచ్చి నిరసన తెలియజేయాలని డిమాండ్ చేశారూ. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

## మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి జైకా ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్, అక్షిత న్యూస్:**

రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు- ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ



ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు- , అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# స్పిరిట్ కోసం కసరత్తులు

ప్రభాస్–సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న 'స్పిరిట్' చిత్రం ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' 'ఫౌజీ' చిత్రాలను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఆ తర్వాతే 'స్పిరిట్' సెట్స్‌పైకి వెళ్లనుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి సోషల్‌మీడియాలో ఓ వార్త బాగా ప్రచారమవుతున్నది. నాలుగు నెలల పాటు అక్కడక్కడా చిన్న విరామాలతో షూటింగ్ జరుగనుందని, ప్రభాస్ 90రోజుల డేట్స్‌ను కేటాయించారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. గతంలో చూడని విధంగా ఫిట్‌గా కనిపించాలనే సంకల్పంతో ప్రభాస్ ఫిజికల్ వర్కవుట్స్ మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. నిజాయితీ, ధిక్కార స్వభావం కలిగిన అగ్రెసివ్ పోలీసాఫీసర్‌గా ప్రభాస్ పాత్ర అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని చెబుతున్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సైతం 'స్పిరిట్' గురించి ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సినిమా షూటింగ్ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# మండు వేసవిలో వినోదాల జల్లు



'ఇంద్రగంటి మోహనకృష్ణగారితో పనిచేయాలనే కోరిక ఈ సినిమాతో తీరింది. మండు వేసవిలో చల్లని వినోదాల జల్లులా ఈ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. హాయిగా నవ్వించే ఫ్యామిలీ ఎంటర్‌టైనర ఇది' అన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'సారంగపాణి జాతకం' చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకురానుంది. రూపా కొడవాయూర్ కథానాయిక. బుధవారం ట్రైలర్‌ను ఆవిష్కరించారు. క్రైమ్ కామెడీ కథాంశంతో ఆద్యంతం చక్కటి హాస్యంతో ఈ సినిమా తీశామని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. ఈ సినిమా అవుట్‌పుట్ పట్ల చాలా సంతోషంగా ఉన్నామని, హిట్ గ్యారంటీ అని నమ్ముతున్నామని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. స్వతహాగా తాను జాతకాలు నమ్మనని, కానీ ఈ సినిమాలో నటించిన తర్వాత నమ్మడం మొదలుపెట్టానని కథానాయిక రూపా కొడవాయూర్ తెలిపింది.

# దిల్‌రాజు 'ఏఐ' ప్రొడక్ట్ కంపెనీ

ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీ ఆధారిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొడక్ట్ కంపెనీని ప్రారంభించారు. క్వాంటమ్ ఏఐ గ్లోబల్ సంస్థతో కలిసి ఆయన ఈ సంస్థకు శ్రీకారం చుట్టారు. ఈ కంపెనీ సినిమాలు, వినోదరంగం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి స్మార్ట్ టూల్స్‌ను తయారు చేస్తుంది. వీటి ద్వారా కంటెంట్ క్రియేటర్స్, స్టూడియోలు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సహాయం చేయడం, స్క్రిప్ట్ డెవలప్‌మెంట్, ప్రీ విజువలైజేషన్, ఎడిటింగ్ వంటి సృజనాత్మక ప్రక్రియల్లో మద్దతును అందిస్తుంది. ఈ సదర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ 'ఇది కేవలం కంటెంట్ క్రియేషన్ గురించే కాదు. యావత్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచానికి మద్దతునిచ్చే బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణంపై దృష్టి పెడుతుంది. క్వాంటమ్ ఏఐ గ్లోబల్‌తో కలిసి వినోదరంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావాలన్నదే మా లక్ష్యం'అన్నారు. ఈ కంపెనీ పేరు, ఇతర వివరాలను మే 4న వెల్లడించనున్నారు.



# ఫాలోవర్స్ ఉంటే ఏం లాభం?

అగ్ర కథానాయిక పూజాహెగ్డే ప్రస్తుతం 'రెట్రో' చిత్ర ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మే 1న విడుదలకానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సోషల్‌మీడియా గురించి పూజాహెగ్డే ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది. తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో 3కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్నారని, అంతమాత్రాన వారందరూ టికెట్లు కొని సినిమాలు చూస్తారని గ్యారంటీ ఇవ్వలేం కదా అని వ్యాఖ్యానించింది. 'సోషల్‌మీడియా చాలా భిన్నమైన ప్రపంచం. ఏది నిజమో నిర్ధారణ చేసుకోలేం. కొంతమంది తారలకు 50లక్షల మంది ఫాలోవర్స్ మాత్రమే ఉంటారు. కానీ బాక్సాఫీస్ వద్ద వాళ్ల సినిమాలకు మంచి వసూళ్లు లభిస్తాయి. అందుకే వృత్తిపట్ల అంకితభావంతో ఉంటూ బయటి వారి నుంచి సినిమా తాలూకు ఫీడ్‌బ్యాక్‌ను తీసుకోవాలి. అప్పుడే వాస్తవాలు తెలుస్తాయి' అని పూజా హెగ్డే చెప్పింది. ప్రస్తుతం ఆమె మాటలు వైరల్‌గా మారాయి. లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'రెట్రో' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో సూర్య గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమా నిర్మాణంలో సూర్య భాగస్వామిగా ఉన్నారు.



# ఇప్పటివరకూ రాని కాన్సెప్ట్

శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా మూవీ '45'. అర్జున్ జన్యా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఉమా రమేష్ రెడ్డి, ఎం.రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది. బుధవారం టీజర్‌ను లాంచ్ చేశారు. ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్‌ప్లే రానటువంటి కాన్సెప్ట్ ఇదని, సనాతన ధర్మం గురించిన అంశాలు కూడా ఉంటాయని నిర్మాత తెలిపారు. నేటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టే చిత్రమిదని దర్శకుడు పేర్కొన్నారు. ఈ సినిమాలో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందని, క్లాస్..మాస్ ప్రేక్షకుల్ని మెప్పించే అన్ని అంశాలుంటాయని ఉపేంద్ర చెప్పారు. దర్శకుడు తనకు ఈ కథను నాలుగు నుంచి ఐదు నిమిషాల పాటు చెప్పాడని, అందుకే 45 అని టైటిల్ పెట్టామని శివరాజ్ కుమార్ తెలిపారు. ఈ చిత్రానికి కథ, సంగీతం, దర్శకత్వం: అర్జున్ జన్యా.



# బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

### కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం

### ఇడి కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు-తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు-న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు-వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు-న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు-విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు.

## పోషకాహారంతో ఆరోగ్యం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17 అక్షిత ప్రతినిధి :**

పోషకాహారం తీసుకోవడం వల్లనే ఆరోగ్యంగా ఉండవచ్చని సూపర్వైజర్ సిహెచ్ పద్మ అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని సీతారాంపురం సెక్టార్ లోని సీతారాంపురం 1-3 అంగన్వాడీ సెంటర్ లో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-6సం. పిల్లలకు బరువులు, ఎత్తులు తీసి పోషణ స్థితిని గుర్తించి ఆకలి పరీక్ష చేశారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు తగు సూచనలు అందించారు. వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు, ఉండాలని గ్రోత్ పర్యవేక్షణ గురించి అవగాహన కల్పించారు. ముర్రుపాలు కచ్చితంగా బిడ్డకు ఇవ్వాలని..6నె. వరకు తల్లిపాలు మాత్రమే 6-24 నెలల వరకు తల్లిపాలు ఇస్తూ అదనపు ఆహారం ఇవ్వాలని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ చంద్రకళ, శేషు, మని, నాగమణి, విజయ, గౌస్య, నజీమా, షబానా, షాహిన్, మేరాజ్, ఆయా శైలజ, ఏఎన్ఎం సంధ్యారాణి,ఆశా వర్కర్ నాగమణి, ఆర్పిలు లక్ష్మీ ప్రసన్న, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు మోహనలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, తల్లులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

### అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

### 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే

### డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్య్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.










Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ప్రజా ప్రభుత్వాన్ని ముట్టుకుంటే అగ్నిగుండమే



వార్త 8లో


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 18 ఏప్రిల్ 2025 | పేజీలు : 8


# ఇక మున్సిపల్ పనులపై డే బై డే రివ్యూ

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్**



వార్త 2లో



## చలో వరంగల్ బిఆర్ఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వార్త 8లో



## వీడ్కోలు వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

వార్త 8లో

## తల్లి పాలు వారోత్సవాలు

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలో నెల్లిబండ తండా అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షంలో భాగంగా సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి గర్భవతులు బాలింతలకు వివరించారు. ఎం ఎ ఎం పిల్లలకి హైపటైటిస్ టెస్ట్ చేసి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్లు అనిత, కుమారి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచరు పద్మ , అంగన్వాడి హెల్పర్ హంస గర్భవతులు ,బాలింతలు, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

- మహిళలకు సామూహిక శ్రీమంతం
- సముతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం
- ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ



వార్త 2లో



## విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలను అందించాలి

వార్త 8లో

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**మహిళలకు సామూహిక శ్రీమంతం**

**సముతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం**

**ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ**

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధి లోని మాడ్గులపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మంలో ఐసిడిఎస్ దామర చర్ల సిడిపిఓ చంద్రకళముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ కిశోర బాలికలకుబాలింతలుతీసుకోవాల్సిన పోషకాహారం ఆరోగ్యం బాలల హక్కులు, భోజనంలో ప్రతి రోజు సమతుల ఆహారం ఉండేలాజాగ్రత్త తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలు పప్పులు పాలు గుడ్లు ఆకుకూరలు ఇతర ఆహార పదార్థాలు రోజుమనం తీసుకునే ఆహారంలో చేర్చుకోవాలని తెలియజేశారు ముఖ్యంగా వేసవిలోఎండాకాలం వడదెబ్బకిగ ురవుతారని సమతులఆహారంతోపాటుఓఆర్ఎస్ ద్రావణం తరచు తీసుకోవడం వల్ల వడదెబ్బ బారినుంచి బయటపడవచ్చు నని ఆమె తెలియజేశారు. 1000 రోజులప్రాముఖ్యతను తెలియజేసిన అనంతరం అంగన్వాడీ కేంద్రం లోని పాపకి అన్నప్రాసన అక్షరాభ్యాసం గర్భవతులకుసామూహిక సీమంతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సురేష్, మండ ల విద్యాధికారి వెంకటమ్మ, ఏపీఎం భాషపాక చంద్రశేఖర్,



అంగన్వాడి సూపర్వైజర్లు. జె.నాగమణి, లక్ష్మి, ఎఎన్ఎం స్లీవా అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు తల్లులు పిల్లలు కిషోర్ బాలికలుతదితరులు పాల్గొన్నారు.

# ఇక మున్సిపల్ పనులపై డే బై డే రివ్యూ

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్,**

**సబ్ కలెక్టర్ అమిత్**

**మిర్యాలగూడ ఏప్రిల్ 17 అక్షిత ప్రతినిధి :**

ఇక మున్సిపల్ పనులపై డే బై డే సమీక్ష నిర్వహించి పని చేయని వారిపై చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్ లు పనులపై సమీక్షించారు. మిర్యాలగూడ పట్టణంలోని పారిశుధ్యం, మురుగు కాలువలు, తాగు, విద్యుత్ సరఫరా, వీధి దీపాలు ఇతర కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రదేశాలైన డాక్టర్స్ కాలని, కూరగాయల మార్కెట్, బస్టాండ్, ఇతర ప్రదేశాలలో డ్రైనేజ్ గానీ, చెత్త గానీ లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. పట్టణంలో వీధి దీపాలు లేని ప్రతీ వార్డులో వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో దోమలు కూడా అధికంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. పట్టణంలోని ప్రధాన కాలువ నీ జెసిబిలు పెట్టి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. పట్టణంలో నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ప్రతిసారి సమావేశంలో చెప్పడం పోవడం జరుగుతుంది గాని పట్టణంలో ఎలాంటి మార్పు కనిపించట్లేదన్నారు. అధికారులు, సిబ్బంది పనులలో నిర్లక్ష్యం చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే 48 గంటలకు ఒకసారి రోజు విడిచి మరో రోజు మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం పెడతామన్నారు. రోజు చేసిన పనుల అప్డేట్స్ మాకు తెలియజేయాలన్నారు. మూడు నెలల్లో పట్టణంలో మార్పు కనిపించాలి ప్రజల్లోని ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టీపిఓ సోమయ్య, టిపిఎస్



అంజయ్య, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎండి.జాఫర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ధనుంజయ పాల్గొన్నారు.



# పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి

**-ఆరు గ్యారెంటీల మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**-గెలుపు ఓటమలు సహజం పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు మీద మొదటి ఓటు వేశా**

**-అందరికీ అండగా ఉంటాం. బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది**

**-బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి**

**-పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశం లో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు బడుగు బలహీన వర్గాలు పేదవాడి కష్టాలు తీరాలని రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు చేయూత యువత కు ఇచ్చిన హామీలు ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు ఓటమలు సహజమని గెలుపు చూశాం ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పార్లమెంట్ లో తెలంగాణ బిడ్డగా లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన వాడినని ఆయన గుర్తు చేశారు. ఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి తాళ్లూరు జీవన్ కుమార్ ఉప్పలపాటి వెంకటరమణ బిచ్చాల తిరుమలరావు బెల్ల%శీ% వేణుగోపాల్ ఉన్న%శీ% బ్రహ్మయ్య వేముల వీరయ్య మాజీ జడ్పిటిసి వరప్రసాద్ మాజీ ఎంపీపీ బెల్లం ఉమ ఆసిఫ్ పాషా మల్లీడి వెంకన్న కొండబాల వెంకన్న లక్ష్మణ్ మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇయ్యకుండనే శిథిలావస్థలో జర్నలిస్టుల డబుల్ బెడ్రూం ఇండ్లు

## పొరుగడ్డ ఓరుగల్లు నుండి జర్నలిస్టు పోరాటాల పురుడు పోసుకున్నాయి.

### నాలుగవ రోజుకు చేరిన నిరాహార దీక్షలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు జర్నలిస్టుల ఆధ్వర్యంలో డబుల్ బెడ్రూంల సాధనకై చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి.గురువారం చేపట్టినటువంటి దీక్ష నగరం నడిబొడ్డున ఉన్నటువంటి పోచమ్మ మైదానం రుద్రమదేవి సెంటర్లో జర్నలిస్టులు దీక్షకు కూర్చున్నారు ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నేతలు కార్మిక కర్షక విద్యార్థి ఉద్యోగ సంఘాలు పాల్గొని తమ దీక్షను సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తున్నట్లు గత బారాస ప్రభుత్వం జర్నలిస్టులను 10 ఏళ్లు వాడుకొని ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి పూర్తి సమయం అయిపోయాక ఎన్నికల కోడ్ వచ్చిందనే అబద్ధపు మాటలు చెప్పి కాలయాపన చేసిందని కట్టినటువంటి ఇండ్లను కూడా స్వార్థ బుద్ధితో ఇవ్వకుండా మరోసారి జర్నలిస్టులను ప్రజలను మోసగించే ప్రయత్నాలు చేశాయని అందుకోసమే ప్రజలు జర్నలిస్టులు ప్రభుత్వాలను మార్చారని ఇప్పుడు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలలు గడిచినప్పటికీ దీని పట్ల ఏ నిర్ణయం ప్రకటించకపోవడం పట్ల గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్నే ఈ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు కనిపిస్తుందని ప్రజాసంఘాల నేతలు ఆరోపించారు. శిథిలావస్థలో దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాసిరకం కట్టడంతో ఆదిలోనే శిథిలావస్థకు చేరినాయి కిటికీలు తలుపులు గోడలు సైతం బీటలు వాడుతున్నాయి వాటిని నిర్మించి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ లబ్ధిదారులకు అందించకపోవడం పట్ల జర్నలిస్టులు పౌరులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు ప్రజాధనాన్ని ప్రభుత్వాలు మట్టిపాలు చేస్తున్నారని వారి స్వార్థం కోసం ప్రజా సొమ్మును తమకు ఇష్టం వచ్చిన విధంగా ఖర్చుచేసి ఎవరికి లబ్ధి చేకూరని విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు గ్రహించి జర్నలిస్టులు యూనియన్లు చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు సానుకూల దృక్పథంతో స్పందించి జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం మద్దతు పలికి వారి న్యాయమైన ఇప్పటికే కట్టి ఉన్న ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు జర్నలిస్టుల సమక్షంలోనే యూనియన్ల సహకారంతో వారికి కేటాయించి కేవలం బ్యాడ్జి పెట్టుకొని తిరిగేటువంటి వారికి కాకుండా అసలైన క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. కొంతమంది జర్నలిస్టులు ఇటీవల కాలంలో కనీసం గూడు లేక మరణించిన అనంతరం ఇంటి యజమానులు శవాన్ని వేసుకొని పరిస్థితిలో నేరుగా స్మశాన వాటికకే తీసుకువెళ్లి దహన సంస్కారాలు చేసేటటువంటి పరిస్థితి జర్నలిస్టు సమాజంలో నెలకొని ఉన్నదని సీనియర్ జర్నలిస్టులు ఉద్ఘాటించారు వెంటనే ప్రభుత్వాలు యూనియన్లు సమన్వయంతో భేషజాలకు పోకుండా అర్హులైన లబ్ధిదారులకు క్షేత్రంలో ఉన్నటువంటి జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు పంచి ప్రజా ఆస్తులను కాపాడుకోవాలని పలువురు కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు యూనియన్లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని ఏనుమాముల మార్కెట్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా.కడియం కావ్య, శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్...15 కేసులు నమోదు

### -ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు ఏడు రోజుల్లో 15 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడటంతో పాటు రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తనిఖీలు మరింత ముమ్మరం చేశామని తెలిపారు.మైనర్లు బైకులు ర్యాష్ డ్రైవింగ్ అదేవిధంగా కార్లు నడుపుతూ పట్టుబడ్డుతున్నారని తెలిపారు. పాఠశాలలకు సెలవుల సమయంలో తల్లిదండ్రులు వారి పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని వాహనాలు ఇవ్వకుండా కట్టడి చేయాలని విజ్ఞప్తి చేశారు.డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల పై ప్రమాదాలు చేసి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతూ పాదచారులను భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని నంబర్ ట్యాంపారింగ్ కలిగిన నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# యువత చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : డి.ఎస్.పి

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

యువత చెడు మార్గాలను వదిలి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో ఎస్ఐ జి. అజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం రాత్రి నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు యువతకు చట్టాలపై అవగాహన కల్పించి వారిని సరైన మార్గంలో నడిపించేందుకు ప్రతి బుధవారం ఒక గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా పేరుతో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత మద్యానికి దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడవాలని కోరారు.సిరిపురం గ్రామం ప్రశాంత వాతావరణంలో ఉండి శాంతియుత గ్రామంగా జిల్లాలో పేరు తెచ్చుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణారెడ్డి,పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు బిక్షపతి, చలపతి, సతీష్, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# భూ భారతి చట్టంతో ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

### -ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జి పసుమర్తి శ్రీనివాస్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

భూ భారతి చట్టంతో ప్రభుత్వ భూములు పరిరక్షించాలని ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జి పసుమర్తి శ్రీనివాస్ అన్నారు నిన్న మీడియాతో ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి కి ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున ధన్యవాదములు తెలిపారు. భూభారతి ని తీసుకొచ్చి శాశ్వత భూ సమస్యలు పరిష్కారం దొరుకుతుందని రైతులు ప్రజలు ఆఫీస్ లు స్టేషన్ కోర్టు చుట్టు తిరుగుతు చాలా ఇబ్బంది పడుతున్నారు అని మీరు తీసుకొచ్చిన భూ భారతి తో సమస్య లు పోతాయి అని ఆశిస్తున్నామని భూ భారతి మన నేలకొండపల్లి ని పైలెట్ ప్రాజెక్టు ఎన్నుకోవడం పై ఇక్కడ భూ సమస్యలు కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గత 12 ఏండ్లుగా ప్రభుత్వ ఆస్తులు రక్షణ కై పోరాడుతున్నాను అని భూ భారతి తో ప్రభుత్వ ఆస్తులు కు రక్షణ ఉంటుంది అని బావిస్తున్నాను భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ ను ఉపయోగించుకొని నేలకొండపల్లి మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అధికారులను కోరారు. గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూభారతి ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు తొమ్మిది మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద తొమ్మిది గ్రామాలను ఎంపీగా చేశామని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని అధికారుల పర్యవేక్షణలో వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. ఇల్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులను మంజూరు చేసిందని ఆయన చెప్పారు. అలాగే అన్ని గ్రామాలలో గ్రామాల వారీగా ఇందిరమ్మ నిర్మాణాన్ని చేపట్టడానికి అధికారులు తక్షణ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తమకు అదనంగా మరో 1500 ఎండ్లు కావాలని కోరగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు అలాగే గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణిలో రైతులకు ప్రజలకు అన్యాయం జరిగిందని అని చెప్పారు నేడు తమ ప్రజాపాలన ప్రభుత్వం భూభారతిగా మార్పు చేసిందని ఈ భూభారతిని తక్షణమే అమలు చేయడానికి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు భూభారతిలో న్యాయవాదులు మేధావులు పేదలకు ఉచిత న్యాయ సలహాలు అందించాలని చట్టాన్ని రూపొందించామని ఆయన చెప్పారు. భూ భారతిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆర్డిఓ తో పాటు స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకునే అవకాశం కలిగిందని ఆయన చెప్పారు. విలేజ్ రెవెన్యూ అధిక్నాలను కూడా తమ ప్రభుత్వం త్వరలోనే నియమిస్తుందని అని చెప్పారు. ఈ సమావేశంలో సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు తో పాటు డిపిఓ ,డిఎల్పిఓ తొమ్మిది మండలాల తహసీల్దారులు, హరి ప్రసాద్,ఎంపీడీవో లాజర్ లు అధికారులు తదితరులు హాజరయ్యారు.

# తెలుగు డైరీ ఆవిష్కరణ

కొమురవెల్లి అక్షిత న్యూస్:

సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయ అతిథి గృహంలో దేవాలయ అర్చక ఉద్యోగులు వేద విద్యార్థుల తో కలిసి తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ ఉగాది నుండి ఉగాది వరకు జరిగే కార్యక్రమాల తెలుగు డైరీ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ,ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఉప ప్రధాన అర్చకులు మహాదేవుని సాంబయ్య,వేద పండితులు మధుసూదన్ శర్మ, శబరిసన్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఆలయ ముఖ్య అర్చకులు పి మల్లికార్జున్, మనోహర్,అర్చకులు శివప్రసాద్, రేవన, సిద్దేశ్వర్, సూర్య కుమార్, వినయ్ కుమార్, రవి కుమార్, కొమురవెల్లి వీరేశవ ఆగమ పాఠశాల అధ్యాపకులు వీరేశలింగం, మరియు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి వర్యులు కొండా సురేఖ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ దేవాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ వాటి అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ వారి ఆధ్యాత్మిక భావనను తెలియజేశారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్చక సంక్షేమ బోర్డులో ఉన్నటువంటి నిధులతో అర్చక మరియు ఉద్యోగ పిల్లల భవిష్యత్తు కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. అదేవిధంగా మే 15 నుండి మన రాష్ట్రంలో జరిగే పుష్కరాలకు శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయ ప్రాంతంలో జరిగే సరస్వతి పుష్కరాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ ధర్మాదాయ శాఖ ప్రతిష్టాత్మక తీసుకొని నిధులు కేటాయించడం జరిగింది. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర శర్మ తెలిపారు. మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పుష్కరాలకు మన తెలంగాణ ప్రజలు మన హిందూ భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తరించాలని ఈ సందర్భంగా గంగు ఉపేంద్ర శర్మ కోరారు. దేవాలయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ నిత్యం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్రాజ్ లో జరిగిన మహా కుంభమేళా తరహా లో ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది అని ఉపేంద్ర శర్మ చెప్పారు.



# మార్కెట్ హమాలి కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలి



రాయపర్తి అక్షిత ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డు నందు పని చేస్తున్న హమాలి కార్మికులకు లైసెన్సులు, రెండుజతల యూనిఫారాలు, గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ ఇప్పించాలని సిఐటియు ఆద్వర్యంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి చైర్మన్ హమాలి కార్మికుల సమస్యలు వివరిస్తూ రాయపర్తి వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ నందు గత 12 సంవత్సరాలుగా 50 మంది హమాలి కార్మికులు పని చేస్తున్నారన్నారు. వానాకాలం, యాసంగి సీజన్లతో పాటు గోదాములో మక్కలు, పత్తి బేల్లు నిల్వచెస్తున్నారని, ప్రస్తుతం సివిల్ సప్లై కార్పొరేషన్ వారి బియ్యం కూడా నిల్వ చేయుటలో హమాలి కార్మికులు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని వీరి శ్రమ వలన మార్కెట్ కు లక్షల్లో ఆదాయం సమకూరుతుందని అయినా కాని హమాలి కార్మికుల సంక్షేమం మార్కెట్ కమిటీ పట్టించుకోవడం లేదన్నారు. ఇల్లంద మార్కెట్ యార్డ్ హమాలిలకు అందిస్తున్న లైసెన్సులు, యూనిఫారాలు, గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు రాయపర్తి హమాలిలకు అందడం లేదన్నారు. కాబట్టి వెంటనే ఇల్లంద మార్కెట్ యార్డ్ హమాలి కార్మికులకు ఇస్తున్నట్లుగానే రాయపర్తి మార్కెట్ సబ్ యార్డ్ హమాలిలకు కూడా లైసెన్సులు, గుర్తింపు కార్డులు ఇస్తూ, ప్రమాదభీమ సౌకర్యం కల్పించాలని, మార్కెట్ యార్డ్ నందు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగు దొడ్ల సౌకర్యం కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలనిఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పీరని భిక్షపతి, గద్దల కృష్ణ, పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని ఎంపీడీవో జి కిషన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం గారే కృష్ణమూర్తి, ఏంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ లతో కలిసి 2025 -26 సంవత్సర బడిబాట కార్యక్రమ బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీటి వసతి ఇలా అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మధ్యమాలలో విద్యార్థులకు బోధనలు జరుగుతాయని తెలిపారు. సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్,మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు

# ఐరన్ మాత్రలు,సిరప్పులు సక్రమంగా అందించాలి




## డీ, ఎం,హెచ్,ఓ డా,సాంభశివరావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో డీ ,ఎం,హెచ్,ఓ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన అనీమియా ముక్తుభారత్ ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద ఒక రోజు శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఐ.ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య, ఫార్మసిస్ట్ సృజన లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీ,ఎం,హెచ్,ఓ డా.సాంబ శివ రావు మాట్లాడు చూ భారతదేశము నుండి రక్తహీనతను పూర్తిగా తొలగించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని.ఈ ప్రోగ్రాం గురించి పిల్లలు,గర్భిణీ స్త్రీలు,యుక్త వయస్సు వారికి తగ్గట్టుగా మందుల పంపిణీ ఐరన్ మాత్రలు,ఐరన్ సిరప్స్ సక్రమంగా పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్, ఫార్మసిస్టులు బత్తిని సుదర్శన్ గౌడ్, యం. అవినాష్, వి.రాజేందర్, పూర్ణ చందర్,,సుధారాణి కంప్యూటర్ నాగరాజు,పి.హెచ్.సి యూ పి హెచ్ సి ల ఫార్మసిస్ట్ లు, వి సి సి యం లు అందరూ పాల్గొన్నారు.

# రైస్ మిల్ యజమానులు..మిల్లు డ్రైవర్స్ చర్చలు సఫలం



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణం లోని స్థానిక శివాలయంలో చేర్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్, మరియు రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ) గురువారం మధ్యన జరిగిన జీతాల పెంపు సఫలం అయింది, ఈ చర్చలు ఉభయ సంఘాల మధ్యన రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి, ఈ సంవత్సరం అనగా 2025 ఫిబ్రవరితో ముగిసింది. మరల 2026 నుండి 2027 వరకు మళ్లీ జీతాల పెంపు ఈ అగ్రిమెంట్ జరగాల్సి ఉండగా, ఉభయ సంఘాలు చర్చించుకొని వచ్చే రెండు సంవత్సరాల గాను జీతాలు పెంచుకోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న నెలవారి జీతం పై 3,300 రూపాయలు అదనంగా పెరిగినది, దీనికి ఇట్టి ఈ అగ్రిమెంట్ కు ఉభయ సంఘాలు అంగీకరించినైనది. ఈ అగ్రిమెంట్ 2025 నుండి 27 సంవత్సరం వరకు కొనసాగుతోంది, ఈ సందర్భంగా సిఐటియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మరియు ఈ అగ్రిమెంటుకు సహకరించిన రైస్ మిల్లు యజమానులకు, వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పాల లక్ష్మీనారాయణ, వంగపల్లి వెంకటేశం, బాశెట్టి బుచ్చి రాములు, పోతుగంటి రాములు, బుక్కరాజు, చిట్టి విజయ్ కుమార్, మరియు సిఐటియు కార్మిక సంఘం నుండి ఆముదాల మల్లారెడ్డి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, బండకింది అరుణ్ కుమార్, రాళ్ల బండి నాగరాజులు హాజరైనారు.ఈ అగ్రిమెంట్ లో వివిధ రైస్ మిల్లు డ్రైవర్స్ వర్ద మల్లేశం, తరిగొప్పుల రాజు, చల్లా దుర్గారెడ్డీ, మర్యాల ఆంజనేయులు, స్వామి, భాస్కర్, సజ్జన్, అంజి, బాబు, నర్సింలు, నాగరాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కొండంత అండ

**కొమురవెల్లి అక్షిత న్యూస్**



గురువారంకొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు కోమురవెల్లి మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. నర్ర రాములమ్మకు 60000 రూపాయలు,ఇంద్రపురి చంద్రశేఖరు ¿45000 రూపాయలు,బొచ్చు కల్పనకు 34000 రూపాయలు, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ కొయ్యడ రాజమణి శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్త లింగపల్లి శ్రీనివాస్, కొమురవెల్లి తాజా మాజీ ఎంపీటీసీ లింగంపల్లి కవిత కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి రేష్మ, మండల కిసాన్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య,కొమురవెల్లి మండల్ ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల సోషల్ మీడియా చింతల రమేష్,గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మాట్లా మురళి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ధరణి మర్చిపొండి.

## భూభారతి గుర్తుంచుకోండి.

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ముఖ్య వక్తగా పాల్గొని, భూభారతి చట్టం యొక్క కీలక అంశాలను వివరించారు. భూభారతి చట్టం యొక్క ముఖ్యాంశాలు, ఆర్ఓఆర్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, ఆప్పిల్ వ్యవస్థ, భూధార్ కార్డులు, ఈ చట్టం ఏ భూములకు వర్తిస్తుంది, ఇంటి స్థలాల హక్కుల రికార్డు వంటి అంశాలపై రైతులకు ప్రజా ప్రతినిధులకు విస్తృతంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రజా ప్రతినిధులు తమ సందేహాలను, సలహాలను విన్నవించగా, అధికారులు ఓపికతో సందేహాలను నివృత్తి చేస్తూ, సలహాలను స్వీకరించారు. ఈ సదస్సు రైతులకు ద్వార భూభారతి చట్టం గురించి సమగ్ర అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సదానందం, డిపిఓ దేవకిదేవి, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ డబ్బులు వెంటనే విడుదల చేయాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మూడు నెలల నుండి పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు.కొమురవెల్లి మండలం పోసాన్ పల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ గురువారం గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఉపాధి హామీ కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు గత మూడు నెలల నుండి డబ్బులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతాన్నారని ఎక్కువ మంది ఎస్సీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే ఈ పనికి పోతున్నారని అనేక ఇబ్బందులు ఎదురుకుంటన్నారని ఆయన అన్నారు. వెంటనే ఉపాధి హామీ కూలీల డబ్బులు విడుదల చేయాలని ఆయన అన్నారు. పనులు చేసే దగ్గర ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి సదుపాయాలు లేవని అదే విధంగా సుమారు మూడు నెలల నుంచి ఉపాధి హామీ కూలీలకు చేసిన పనికి కూలి డబ్బులు రావడం లేదని పనిచేసే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీసం అక్కడ మంచినీళ్లు పెట్టే వాళ్ళు కూడా లేరు. ప్రమాదవశాత్తు ఏమైనా దెబ్బ తగిలితే ప్రథమ చికిత్స చేయడానికి పస్ స్టేఢ్ కిడ్స్ లేవని అన్నారు.వారు ఎండలో పనిచేసే దగ్గర ఎలాంటి ఫాల్తిన్ కవర్ గాని షేర్ నెట్స్ గాని లేవు.గ్రామీణ ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని అదేవిధంగా ఒక రోజుకు ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని పనిచేసే ప్రతి ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వాలని గడ్డపార పట్టి తవ్వే వారికి ఐదు రూపాయలు అదనంగా ఇవ్వాలని గడ్డపార సాన పెట్టడానికి అయ్యే ఖర్చులు గతంలో డబ్బులు ఇచ్చేవారని ఇప్పుడు డబ్బులు కూడా ఇవ్వాలని ఉన్నారు. ఉపాధి హామీ పనిచేస్తే ప్లే స్లిప్పులు ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదని ఉపాధి హామీ కూలీలకు రోజుకు ఎంత డబ్బులు పడుతున్నాయో తెలవడం లేదని ఇప్పుడు ప్లే స్లిప్పులు ఇవ్వాలని వెంటనే సంబంధించిన అధికారులు గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు అన్ని సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పుట్ట లక్ష్మణ్, పిట్ల కనకయ్య, పుట్ట అశోక్, పుట్ట వంశీ, పుల శివమ్మ, పీట్ల లచవ్వ, లక్ష్మి, బోడబట్ల నగవ్వ,తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

## – కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం..



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని టిబీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్ లఫోరం అధ్యక్షులు సర్వు గారి యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన తిరుమలాపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా గుర్తింపు తెచ్చిన ఘనత కెసిఆర్ కి దక్కిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన 16 నెలల పాలనలో ప్రజలు రైతులు హరిగోసపడుతున్నట్ల ఆయన గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు నిర్బంధాలతో బీఆర్ఎస్ శ్రేణులను భయపడే విధంగా పాల్పడుతుందని. బీఆర్ఎస్ పార్టీ కి ఉద్యమాలు కొత్తకాదనీ ఉద్యమాల నుంచి వచ్చిన పార్టీ అని పోరాటాలు ప్రజా ఉద్యమాల గడ్డ దుబ్బాక నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని ఆ పార్టీ సొంత సర్వేలో మళ్ళీ కేసీఆర్ రావాలని తేలిపోయిందని దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయిందన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకు కెసిఆర్ హాజరవుతున్నాడని గ్రామ గ్రామాన గులాబీ సైనికులు దండులా బయలుదేరి సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ సత్తాను చాటిచెప్పి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పే విధంగా సభను జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

# మియాపూర్ డివిజన్ లో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం ...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ 108 లో గురువారం రోజు ఉదయం రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చేలో కార్యక్రమం ఇవ్వడం జరిగింది ఇవ్వడం మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ ఇన్చార్జులు వి.కేశవ రావు ,రాధాకృష్ణ యాదవ్ వీరయ్య చారి ల సమక్షంలో స్వచ్ఛభారత్ భాగంగా మియాపూర్ న్యూ కాలనీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని శుద్ధి చేయడం జరిగింది. గవర్నమెంట్ పాఠశాలను సందర్శించడం జరిగింది అక్కడ సమస్యలను ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. అంగన్వాడి సందర్శించడం జరిగింది అక్కడ సమస్యలను కూడా తెలుసుకోవడం జరిగింది. ఓంకార్ నగర్ లోని దళితవాడను సందర్శించడం జరిగినది అక్కడ వారి సమస్యలను నీరు డ్రైనేజీ కరెంటు రోడ్లు మొదలగున సమస్యలు వివరించడం జరిగింది. శక్తి కేంద్రం ఇన్చార్జి బూత్ అధ్యక్షుని ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. దళిత నాయకుడు పారనంది నాగుల్ ఇంటిదగ్గర భోజన వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అక్కడే భోజనాలు చేయడం జరిగింది పార్టీకి సంఘానికి సేవ చేసిన ప్రముఖు లను శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్ ఆకుల మహేష్ మాణిక్యరావు గుండె గణేష్ ముదిరాజ్ , జి మల్లేష్ అంజయ్య విజేందర్ సింగ్ మన్య సురేష్ ప్రభాకర్ జె.శీను, మన్యం, భాషా పత్తి శివ, రవికాంత్, పాపయ్య, జె.రాము, డేవిడ్, డి. ప్రసాదు ఏసుబాబు, అప్పారావు, చోటా రామ్, గణేష్ శ్రీనివాస్ రెడ్డి, గుండె శంకరయ్య, రాహుల్ మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టం చారిత్రాత్మకం

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనాయిమాకుల రైతు వేదిక, సంగె%శీ% మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డా,సత్య శారద మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు రియజోద్దీన్, రాజ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు.భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి,




# నర్మేటలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం...

**నంగునూరు, అక్షిత ప్రతినిది:**

నర్మెట లో పాలమకుల పి ఎ సి ఏస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఏస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ తిరుపతి సి ఇ ఓ రాజేందర్ , సెంటర్ ఇన్చర్జి యాదగిరి, గ్రామ కార్యదర్శి సురేష్ రెడ్డి , ఏ ఈ ఓ పవన్, నర్మెట ఇన్చార్జులు, చిట్యాల తిరుపతి ,రాయిలి కుమార్,మరియు రైతులు, హమాలి సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

-భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

-నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం ఇంచార్జ్ కలెక్టర్ నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల



ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు. పాత



పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరఫున పెద్ద బాధ్యతని అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి ఎంతోమంది మేధావులు రైతులు అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వి సీతారాములు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ ఎంపిడివో ఎర్రయ్య మండల వ్యవసాయ అధికారిణి రాధ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# పద్మశ్రీ వనజీవి రామయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పద్మశ్రీ శ్రీ వనజీవి దరిపల్లి రామయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పద్మశ్రీ శ్రీ వనజీవి దరిపల్లి రామయ్య ప్రకృతి ప్రియులు పర్యావరణ పరిరక్షణకు ఎనలేని కృషి చేసిన మహనీయులు. కోటి మొక్కలు నాటి పచ్చదనం వ్యాప్తికి పాటుపడ్డారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదం ద్వారా ప్రతి ఒక్కరికి పర్యావరణం పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు అని వన జీవి గురించి గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్ రూరల్ నాయకులు మద్దెల విజయ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ చేస్తున్న అక్రమ కేసులపై కాంగ్రెస్ పార్టీ నిరసన

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

బిజెపి అక్రమ కేసులను ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భీమ లక్ష్మణ్ ముదిరాజ్ గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోనియమ్మ మరియు రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసులు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని అణిచివేయాలని చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండించారు. "బీజేపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి, రాజకీయ వేధింపులకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ దీటైన పోరాటం చేస్తూ. ప్రజల అండదండలతో ఈ అక్రమ పాలనను గద్దె దింపుతాం," అని భీమ లక్ష్మణ్ ముదిరాజ్ హెచ్చరిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిల్లో నిరంతర పోరాటం కొనసాగించనున్నదని నాయకులు స్పష్టం చేశారు.



## చలో వరంగల్ బిఆర్ఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఈనెల 27వ తేదీన వరంగల్ లో కెసిఆర్ నిర్వహించే బహిరంగ సభకు జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం, సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో గురువారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాల బాలరాజు పటేల్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్లో జరిగే బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు గ్రామం నుండి భారీగా తరలి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఎంసీ మార్కెట్ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, యూత్ అధ్యక్షులు సోషల్ మీడియా వారియర్స్, ప్రజా ప్రతినిధులు, గ్రామ మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని చాలా కీలకంగా వ్యవహరిస్తూన్నాయని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకై ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ శ్రీమతి, శ్రీ రాగం సుజాత నాగేందర్ యాదవ్ ల సొంత ఖర్చులతో నిర్మించబడిన మండల్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం కార్పొరేటర్ గారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ, పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు దేవదాస్, అశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలను అందించాలి

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకంగా చేపట్టిన విద్యా విధానం లో భాగంగా విద్యార్థులకు సరైన సమయంలో యూనిఫామ్స్ అందించాలని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ఐకెపి ఎపిఎం కిషన్ అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి మహిళ సంఘ సభ్యులకు బట్టలు కుట్టే మహిళలకు స్కూల్ యూనిఫామ్ క్లాత్ ను గురువారం రోజు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కొలతలు తీసుకొని విద్యార్థులకు సరిపడా దుస్తులు సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపోల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు, అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఐకెపి సీసీలు కృష్ణయ్య, రాజేశ్వరరావు, ప్రవీణ్ సి ఆర్ పి లు మరియు వివిధ గ్రామాల వివోఏ లు, కుట్టు మిషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జీడిమెట్లలో విషాదం

### ఇద్దరు పిల్లలను హత్య చేసి, తల్లి ఆత్మహత్య

### మానసిక ఒత్తిడితో తీసుకున్న ఘోర నిర్ణయం

**అక్షిత న్యూస్ / గాజులరామరం :**



జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గాజులరామరం బాలాజీ లేఔట్ సహస్ర మహేష్ హైట్స్ అనే అపార్ట్మెంట్ లో నివాసం ఉండే తేజ అనే మహిళ (35) తన ఇద్దరు పిల్లలను కొబ్బరిబోండా కత్తితో నరికి, అనంతరం అపార్ట్మెంట్ బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికులను, పోలీసులను దిగ్భ్రాంతికి గురిచేసింది. సాయంత్రం 4 గంటల సమయంలో జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందడంతో, ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, ఏసీపీ బాలానగర్, డీసీపీ బాలానగర్ ఘటన స్థలానికి చేరుకున్నారు. పరిశీలనలో స్పాట్‌లోనే తేజ, పెద్ద కుమారుడు హర్షిత్ రెడ్డి (11) మృతి చెందినట్టు గుర్తించారు. చిన్న కుమారుడు ఆశిష్ రెడ్డి (9)ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించగా, తేజ రాసిన ఆరుపేజీల సూసైడ్ నోట్ లభ్యమైంది. అందులో ఆమె తన భర్తపై కొంత కోపంగా ఉన్నట్టు, అలాగే మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్టు లేఖలో పేర్కొన్నది. ఆమె కంటికి సంబంధించి ఆరోగ్య సమస్యలతో పాటు పిల్లల ఆరోగ్య పరిస్థితి కూడా దానికి కారణమని తెలుస్తోంది. తేజ కుటుంబంలో నెలకొన్న మానసిక, వైయక్తిక సమస్యలే ఈ ఘోర ఘటనకు దారితీశాయని పోలీసులు భావిస్తున్నారు. నిందితురాలైన తేజ తాను మరియు పిల్లలను నరికి చంపే స్థితికి ఎలా చేరుకుంది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ కొనసాగుతోంది. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర ఆవేదనకు దారితీసింది. తేజ కుటుంబానికి చెందిన బంధువులు, పరిచయస్తులు ఈ విషాద ఘటనను తట్టుకోలేక పోతున్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ముట్టుకుంటే అగ్నిగుండమే

### మోదీ నువ్వేమీ చేయలేవు

### భూభారతితో రైతుల సమస్యలు వెంటనే పరిష్కారం

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:-**

రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో ప్రజలచే ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వాన్ని ముట్టుకుంటే రాష్ట్రంలో అగ్ని రగులుతుందని నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈ డి కేసులు పెట్టి .. బోడి కేసులు పెట్టి మోదీ ఏం చేయలేవని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయి గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని ఆయన చెప్పారు. సోనియా రాహుల్ ప్రియాంక గాంధీలా సారథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొన్ని శక్తులు పడగొడతామని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈ ప్రచారన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ తిప్పి కొట్టాలని అన్నారు గత 15 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేశారని అని చెప్పారు. బిఆర్ఎస్ పాలనలో రేవంత్ రెడ్డి కి ఎన్నో కేసులైన భయపడకుండా ఎన్నికల్లో నిలబడి పోటీ చేసి గెలిచి ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. సోనియాగాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలుచేసి చూపిన ఘనత ముఖ్యమంత్రి దేనని అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రజలు ఉచిత విద్యుత్ సన్నబియ్యం రుణమాఫీ రైతు భరోసా ఉచిత బస్సు ప్రయాణం సబ్సిడీ గ్యాస్ లాంటి ఎన్నో పథకాలను ప్రజలు అనుభవిస్తున్నారని ఆయన చెప్పారు నేడు నిరుద్యోగులను ఆదుకోవాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఇది నిరుద్యోగులకు ఎంతో లాభం చేకూరుతుందని ఆయన చెప్పారు ముఖ్యమంత్రి సారథ్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఘనత ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని చెప్పారు ఉత్తమ్ కుమార్ రెడ్డి భట్టి విక్రమార్క ల సారథ్యంలో ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటు చేసి నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలు చేస్తున్నారని అని చెప్పారు. రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తున్న ఘనత కూడా తమ ప్రభుత్వం చెప్పారు ఇన్ని పథకాలు చేస్తున్న తమ ప్రభుత్వాన్ని ముట్టుకుంటే ఊరుకునేది లేదు అని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తాను ఎంతో అభివృద్ధి చేశానని అని చెప్పారు నేడు నియోజకవర్గంలో శాంతి పాలన కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని అన్నారు. భారతి పోర్టల్ గురించి రైతులు, ప్రజలకు సమగ్రంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని, ప్రతి మండలంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్ , తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, ఫతేపురం సుధాకర్, ఎండి ఆఫీస్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు గోవులతో ప్రేమ్ ప్రసాద్, రామోజీ, దాచేపల్లి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయిని కృష్ణ, బానోతు భాస్కర్ నాయక్, బిచ్చు నాయక్, దుప్పల్లి అబ్బాస్, మల్లయ్య, నరేష్, సైదా నాయక్ తో పాటు పలువురు మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.